## ప్రజావాణికి రెండు ఫిర్యాదులు

కాప్రా: జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి రెండు ఫిర్యాదులందాయి. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించి ఒక ఫిర్యాదు, ఆస్తిపన్నుకు సంబంధించి మరో ఫిర్యాదు అందినట్టు జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ వర్గాలు తెలిపాయి.

## నేటి నుంచి ఆర్థోపెడిక్ ఉచిత వైద్య శిబిరం

మల్లాపూర్, జూలై 8: కీళ్ల నొప్పులు (ఆర్థోపెడిక్) వైద్య శిబిరాన్ని నాచారం ప్రసాద్ ఆసుపత్రిలో జూలై 8 నుంచి 14 వరకు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి ఎండి. సుమ ప్రసాద్ తెలిపారు. ఈ శిబిరంలో నైపుణ్యం గల అంతర్జాతీయంగా శిక్షణ పొందిన ఆర్థోపెడిక్ డాక్టర్లచే వైద్యాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. బోన్ డెన్సిటోమెట్రి పరీక్ష, ఎక్సరే ఉచితంగా చేయబడునని, ల్యాబ్, ఫార్మసీ, ఎంఆర్ఐ పరీక్షలు పేద,మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వివరాలకు 8800123333, 040-68244555 సంప్రదించగలరని యాజమాన్యం తెలిపింది.

## ఉద్యమకారులకు న్యాయం చేయాలి

మల్కాజిగిరి, జూలై 8: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఫోరం చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం అల్వాల్‌లో తెలంగాణ ఉద్యయకారుల ఫోరం కార్యాలయం, టీయూఎఫ్-టీవీ చానల్‌ను చైర్మన్ ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లో ఉద్యమకారులు కీలకపాత్రవహించారని అన్నారు. ఉద్యమకారులకు 250గజాల స్థలంతోటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, కొండ స్వామి, మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, రాజిరెడ్డి, నరేంద్రగౌడ్, భాస్కర్ పాల్గొన్నారు.

## పచ్చదనం పెంచుతూ... ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతాం


చెన్నాపురంలోని పార్కును సందర్శిస్తున్న కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్, జులై 8: పచ్చదనం పెంచుతూ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతామని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని చెన్నాపురం పార్కు, శానిటేషన్ పనులను కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేస్తూ ఇంటికి వచ్చే ఆటో రిక్షాలోనే చెత్త వేయాలని, రోడ్లపై చెత్తను వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. వర్షాకాలం వైరల్ ఫీవర్ వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ పట్టణంలోఅవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మేడ్చల్, జూలై 8: మేడ్చల్ పట్టణంలోని పీవీ మోడల్ స్కూల్, లక్ష్మమ్మ పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పట్టణంలోని పలు వీధుల్లో మొక్కల పెంపు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కుమార్ యాదవ్, పాఠశాల నిర్వాహకులు రామేశ్వర్ రెడ్డి, నర్సింలుగౌడ్ తదితరులు మాట్లాడారు.కార్యక్రమంలో సంతోష్ గౌడ్, ఆంజేయులు, రాజేంర్ రెడ్డి, ముల్క గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హౌసింగ్‌బోర్డు, మల్లాపూర్ డివిజన్లలో అక్రమ నిర్మాణాల జోరు

మల్లాపూర్, జూలై 8: కాప్రా మున్సిపల్ సర్కిల్ పరిధిలోని హౌసింగ్‌బోర్డు, మల్లాపూర్ డివిజన్లలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. కిందిస్థాయి సిబ్బంది సైతం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించే కట్టడాలపై ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది. మల్లాపూర్ డివిజన్‌లోని ఎలిఫెంట్ చౌరస్తా సమీపంలో సెల్లార్ నిర్మాణం జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదు. ప్రధాన రహదారికి పక్కనే నిర్మాణం చేపడుతున్న చర్యలు చేపట్టడంలేదు. అదే విధంగా హెచ్‌బీకాలనీ డివిజన్‌లోని చైతన్యనగర్‌లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ కట్టడాలపై ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్న ఆచరణలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైన జీహెచ్ఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్ దృష్టి సారించి, తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో నిర్మిస్తున్న సెల్లార్

## కబ్జా నుంచి శ్రేయపురి కాలనీ ప్లాట్లను కాపాడండి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రేయపురి కాలనీ వాసులు

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 8: దమ్మాయిగూడ మున్సిపాలిటీ కుందన్‌పల్లి శ్రేయపురి కాలనీలో ప్లాట్లను కొందరు కబ్జాదారులు కబ్జా చేస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కుందన్‌పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 137లో 2015 సంవత్సరంలో శ్రేయపురి కాలనీ లేఅవుట్‌లో ప్లాట్లు కొనుగోలు చేశామని, ఇందులో పలువురు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. మరి కొందరు ఇంటి నిర్మాణం కోస ఎల్ఆర్ఎస్ అనుమతులు పొందారని అన్నారు. ఇటీవల కొందరు కబ్జాదారులు మా ప్లాట్లను కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని, కలెక్టరేట్, ఆర్‌డీఓ, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. తమ ప్లాట్లకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని బాధితులు కోరారు.ఈ సమావేశంలో బాదితులు రాజశేఖర్, వెంకటేశ్వర్ రావు, సంజీవరెడ్డి, శంకర్, శ్రీకాంత్, ప్రవీణ్, ఆంజనేయులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్టలో ఘనంగా స్వామివారి పల్లకి సేవ


స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

కీసరగుట్ట శ్రీ భవానీరామలింగేశ్వరస్వామి పల్లకి సేవ ఊరేగింపును సోమరవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి పల్లకీసేవలో పాల్గొన్నారు. కీసరగుట్ట గర్భాలయంలో స్వామివారికి తేనే, ఆవుపాలు, పంచామృతంతో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి,భక్తులు పాల్గొన్నారు. *– కీసర, జూలై 8*

## వైకుంఠధామంలో అభివృద్ధి పనులు పరిశీలన



పోచారం మున్సిపాలిటీ నారపల్లి వైకుంఠధామంలో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.77లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులను చైర్మన్ బి.కొండల్‌రెడ్డి సోమవారం స్థానిక కౌన్సిలర్ రవీంద్,నాయకుల తో కలిసి పరిశీలించారు. బర్నింగ్ చాంబర్లు, వెంటింగ్ హాలు, స్టోర్‌రూం, స్నానపు గదుల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ మహిపాల్,నాయకులు నర్సింహ, స్వామి, శ్రీనివాస్, పాండు, రంగనాయకులు పాల్గొన్నారు. *– ఘట్‌కేసర్, జూలై 8*

## కమ్యూనిస్టు యోధుడు జ్యోతిబసుకు నివాళి



ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని సీపీఎం కార్యాలయంలో కమ్యూనిస్టు యోధుడు జ్యోతిబసు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్, నాయకులు గణేశ్, శ్రీనివాస్‌రావు, శివరామకృష్ణ, గౌసియాబేగం, శోభ పాల్గొన్నారు. *– చర్లపల్లి, జూలై 8*

## ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడుతాం..

మల్కాజిగిరి, జూలై 8: ప్రభుత్వ భూములు కబ్జాకాకుండా కాపాడుతామని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్‌లలో ప్రజావాణిలో సమస్యలపై స్థానికులు డీసీలకు పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ సెక్షన్‌లపై ఫిర్యాదు పత్రాలు అందజేశారు. అల్వాల్ సర్కిల్ కాశిపురంలోని ప్రభుత్వ భూమి(పార్కు)ను కబ్జాదారులు రిజిస్ట్రేషన్ చేయించడానికి ప్రయత్నిస్తున్నారని, రిజిస్ట్రేషన్ కాకుండా కాపాడాలని నాయకులు డీసీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీసీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీ రాజు, అల్వాల్ కాలనీల జేఏసీ చైర్మన్ మన్మథరెడ్డి, కాలనీ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, నవీన్ కుమార్, బుచ్చిరెడ్డి, మోహన్ రావు, తిరుపతి రెడ్డి, విష్ణు, రెహమాన్,రమేష్‌రావు, తేజారామ్ పాల్గొన్నారు.


అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

## శ్రీనివాస్‌నగర్ కాలనీ అధ్యక్షుడిగా మురళి

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 8: నాగారం మున్సిపాలిటీ 5వ వార్డు శ్రీనివాస్ నగర్ ఫేస్-3 కాలనీ అధ్యక్షులుగా మురళి ఎన్నికయారు. సోమవారం నిర్వహించిన కాలనీ సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ముఖ్య సలహాదారులుగా అన్నంరాజు శ్రీనివాస్, రామణరావు, కుమార్ చారి, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ, సుమంత్, ప్రధాన కార్యదర్శిగా రమేష్, కోశాధికారులుగా శ్రీనివాస్ రెడ్డి సంపత్, మహిళ సభ్యురాలుగా పద్మావతి, అనితరెడ్డి, కమిటీ సభ్యలనుతో కమిటీని ఏర్పాటు చేసినట్లు కాలనీ పెద్దలు తెలిపారు.


నాగారం శ్రీనివాస్ నగర్ నూతన కమిటీ

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ

మల్లాపూర్, జూలై 8: మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, శ్రీ శేష సాయి కెమికల్స్ ఆధ్వర్యంలో సోమవారం నోటు పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రిని ప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నాధంచారి, రాజారావు, కోశాధికారి వీరభద్రరావు, ఉపాధ్యక్షులు రమణ, సహాయ కార్యదర్శిలు సత్యనారాయణ, నాగయ్య, సురేశ్, ప్రిన్సిపాల్ పద్మారావు, ఉపాధ్యాయుడు గౌరయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి


నేరేడ్‌మెట్, జూలై 8: వినాయకనగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జి బద్దం పరశురాంరెడ్డి అన్నారు. సోమవారం దీన్‌దయాల్‌నగ్ రొడ్డు నంబర్ 1లో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ ఆదేశాలమేరకు పరిశీలించామని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతాప్రమానాలు పాటించి ప్రజలకు వేగంగా అందుబాటులోకి తేవాలని కోరారు. డివిజన్‌లో ఎలాంటిసమస్యలున్నా వెంటనే మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలకృష్ణ గుప్త, ఫరీద్, ప్రభాకర్‌రెడ్డి, శీను, కరీం, వెంకటేష్ చారి, కృష్ణ పాల్గొన్నారు.


దీన్‌దయాల్‌నగర్‌లో పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి బద్దం పరశురాంరెడ్డి

## నేడు విద్యుత్ సరఫరా బంద్

ఉప్పల్, జూలై 8: విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని వెజిటేబుల్ మార్కెట్ ఫీడర్‌లోని కూరగాయల మార్కెట్ ప్రాంతం, ఉప్పల్ ప్రధాన రహదారి, గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు, శాంతినగర్ ఫీడర్ పరిధిలోని విజయపురికాలనీ, బాలాజీ వెల్ఫేర్ అసోసియేషన్ రోడ్డు నెం 3, శ్రీకృష్ణ థియోటర్, బాలాజీ నర్సింగ్‌హోం, రఘురామ రెసిడెన్సి, ద్వారకమయి అపార్ట్‌మెంట్ లేన్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ కిరణ్‌కుమార్, నిఖిల్ తెలిపారు.

## వర్షాకాలం వ్యాధులపై అవగాహన



చర్లపల్లి, జూలై 8: వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామని జిల్లా విజ్ఞాన వేదిక కోశాధికారి జెన్ని పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తాలో జనవిజ్ఞాన వేదిక కాప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో ఆరోగ్య నియమాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాళం పగులగొట్టి బంగారు నగలు చోరీ


నేరేడ్‌మెట్, జూలై 8: ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు నగలు దొంగిలించిన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం.. వినాయకనగర్ డివిజన్ చంద్రగిరికాలనీలో నివాసం ఉంటున్న భాషబోయిన శంకర్ ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. దీంతో సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని 15 తులాల బంగారు నగలను ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపికలు

శామీర్‌పేట, జూలై 8: రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి సెలక్షన్స్‌ను విద్యార్థినీవిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, రాష్ట్ర క్రీడా పాఠశాల ఓఎస్‌డీ సుధాకర్‌రావు కోరారు. తూంకుంట మున్సిపలిటీ హకీంపేటలోని రాష్ట్ర క్రీడా పాఠశాలలో సోమవారం రాష్ట్ర స్థాయి సెలక్షన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ జిల్లాల వారీగా ఈనెల 8వ నుంచి 12వ తేదీ వరకు 2024-25 విద్యా సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశాలకు సెలక్షన్స్ నిర్వహిస్తున్నామన్నారు. గ్రూప్-1 సెలక్షన్స్‌లో కొమురంభీమ్, మంచిర్యాల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, అదిలాబాద్, నిర్మల్ జిల్లాల నుంచి విద్యార్థినీవిద్యార్థులకు ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ, ఫ్లైయింగ్ స్టార్ట్, 6*10 మీటర్లు రన్నింగ్, షటుల్ రన్, మెడిసిన్ బాల్ పుట్, స్టాండింగ్ బోర్డ్ జంప్, 800 మీటర్లు రన్నింగ్, మెడికల్ టెస్టులు నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వోలు వెంకటేశ్వరరావు, అశోక్, కోచ్‌లు, పీడీలు, పీఈటీలు, సిబ్బంది పాల్గొన్నారు.


4వ తరగతి ప్రవేశాలకు రాష్ట్ర స్థాయి సెలక్షన్స్‌లో విద్యార్థులు

## ఎల్ ఈడీ స్ట్రీట్ లైట్లను అందించండి


శ్రీ పాథరావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 8: నాగారం మున్సిపాలిటీకి ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లను అందించాలని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పాథరావుకు మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కమిషనర్ రాజందర్ కుమార్‌లు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీ వేగంగా అభివృద్ధి చెందుతుండడంతో కొత్త కాలనీల్లో లైట్లు ఏర్పాటు చేయాలని అందుకు కొత్త 3100 ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు సరఫరా చేయాలని వారు కోరారు.

## టీజీఈఏపీసెట్ ధ్రువీకరణ పత్రాల పరిశీలన



రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో టీజీఈఏపీసెట్-2024 ప్రవేశాలకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన కొనసాగుతున్నది. సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో కౌన్సిల్ కేంద్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ జే లక్ష్మణ్‌నాయక్ పర్యవేక్షించి విద్యార్థులకు వెరిఫికేషన్ సర్టిఫికేట్లను అందజేశారు. 13వ తేదీ వరకు పరిశీలన కొనసాగుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, హాస్టల్ వైస్ ప్రిన్సిపాల్ డి. వెంకట రమణ, కౌన్సిల్ కో - ఆర్డినేటర్ బి.రామయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాలక్రిష్ణ పాల్గొన్నారు. - సుల్తాన్‌బజార్

## ప్రజలు మెచ్చేలా పని చేస్తా: ఎంపీ

నేరేడ్‌మెట్, జూలై 8: మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు మెచ్చేలా పనిచేస్తామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం గౌతంనగర్ డివిజన్ లక్ష్మీసాయి గార్డెన్‌లో మల్కాజిగిరి బీజేపీ, ప్రజల కృతజ్ఞత సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్ హాజరై మాట్లాడుతూ 3లక్షల 91వేల ఓట్ల మోజార్టీతో నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల కోసం నిత్యం పనిచేస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపడతానని చెప్పారు. కేంద్రమంత్రులతో మాట్లాడి రైల్వే సంబంధించిన సమస్యలను ఉన్నతాధికారులతో చర్చించి రైల్వే చక్రబంధాన్ని తొలిగించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, కన్వీనర్ ఆర్కే శ్రీనివాస్, గోలి మధుసూదన్ రెడ్డి, మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ డీఎన్ వెంకటేష్, కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, శ్రవణ్, బాలలింగం, డాక్టర్ నర్సింహగౌడ్, వీకే మహేష్, వాసంశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్ ముదిరాజ్, నరహరి, తేజ, లక్ష్మణ్ పాల్గొన్నారు.


కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

### అన్ని వర్గాల సంక్షేమానికి కృషి..

చర్లపల్లి, జూలై 8 : అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయనున్నట్లు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ ముదిరాజ్ సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి ముదిరాజ్ సంక్షేమ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఈటలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, పాండు, నాయకులు శ్రీనివాస్, అమర్‌నాథ్, సతీష్, కనకయ్య, యాదగిరి పాల్గొన్నారు.

**IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT HANUMAKONDA**
**M.V.O.P.No. 364 OF 2021**
**Between:**
Gade Raju ...Petitioner
And
Kothapeta Praveen & others. ...Respondent's
To
(R2). Pallakonda Rakesh, S/o. Yellaswamy, Age: Major, Occ: Owner of Crime Vehicle, R/o. H.No. 20-455, Ekalavya Nagar, Near Hanuman Temple, Malkajgiri, Medchal District-500 047.
**NOTICE**
Please Take Notice that the above named Petitioner filed the above MVOP for grant of compensation against you and the case is posted to 28-08-2024, for your Appearance. Therefore you are here by informed to be present on 28-08-2024 at 10.30 A.M. before the above said Court in person or through Advocate without fail.
(By Order of the Court)
**MAHESWARAPU GATTAIAH**
**MAHESWARAPU @ BALLA SHOBHA**
Advocates - Hanumakonda,
**Cell No. 9849020834.**

**IN THE COURT OF THE HON'BLE 3RD ADDL. JCJ CUM X ADDL. METROPOLITAN MAGISTRATE AT : ATHEVALLI, MEDCHAL-MALKAJGIRI**
**O.S.NO. 424 OF 2022**
**Between:**
**UNION BANK OF INDIA (e-ANDHRA BANK), Rajeev Nagar Branch ....PLAINTIFF**
**AND**
**SRI. V. Pedda Brahmam Naik ...DEFENDANT**
**SUMMONS**
**To,**
**SRI. V. PEDDA BRAHMAM NAIK,**
S/o . V. Anantha Rao Naik, Age: 32 years, H. No. 1421, Mythri Nagar, Medchal Dist., Suraram Colony, Quthbullapur, IDA, Jeedimetla, Medchal, Telangana-500055. Cell.No.9705080678
Take Notice that the Plaintiff has filed the above O.S. for recovery of money of **Rs. 1,28,016/-** along with cost and subsequent interest against you. The summons/notices sent to you have been returned un-served now this Hon'ble Court doth order you to appear before this Hon'ble Court on **19-07-2024 at 10.30 A.M.** either in person or through a pleader and show cause the prayer should not be considered failing which the O.S. will be decided as per law in your absence.
**"BY ORDER OF THE COURT"**
**P.NAGA DURGA PRASAD**
**Advocate**

**PUBLIC NOTICE**
The general public are hereby informed that **Mrs. Gurrala Sheetal Reddy D/o. Late. Gurrala Narsimha Reddy** is proposing to mortgage the below mentioned property in favor of my client RBL Bank Ltd., having one of its office at Ameerpet, Hyderabad. That the said mortgagor states that, she is the sole and absolute owner of the said property having acquired the same under a Registered Release Deed No.2024/2024 dated 23.03.2024. This notice is caused calling for any claims, objections whatsoever in this regard. In the event of any such claim/objection etc, they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage, treating that no claims, objections or disputes on the said property. Thereafter my client will proceed to accept the registration of mortgage of the property treating there are no claims, objections whatsoever for mortgaging the property.
**SCHEDULE OF PROPERTY**
All that the House No.5-9-64/66 (PTIN No. 1160503654) on Plot No. 66 admeasuring 313.0 Sq. Yards or 261.67 Sq. Mtrs with a built up area of 1500.0 Sq.ft RCC in Sy. Nos. 161/Part & 185 and Eastern Portion of land ie., open plot in Sy. Nos. 161 & 161/A admeasuring 660.0 Sq. Yards or 551.42 Sq. Mtrs situated at Mahalakshmipuri Colony, Yapral Village, within the limits of GHMC Malkajgiri Circle & Alwal Mandal, Medchal-Malkajgiri District and bounded by: **North:** Plot No. 65& Part of Sy. No. 161/A, **South:** Plot No.68 & Part of Sy. No. 161/A, **East:** Part of Sy. No. 161/A, **West:** 40'0" wide road.
Sd/- **K.RAJA GOPAL REDDY**
& Associate Advocates.
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park Hyderaguda, Hyderabad -29
**Ph: 040-23210728, 9866313940**

**NOTICE**
**IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE: M.M.DISTRICT AT: MALKAJGIRI**
**O.S. No.711 OF 2022**
**Between:**
**Smt. B. Manjula & Others ...PLAINTIFF**
**And**
**1. Deputy Municipal Commissioner Keesara Muncipality**
**2. All Concerned ...DEFENDANTS**
**To**
**All Concerned ...DEFENDANT NO.2**
Please take notice that my clients (i) B. Manjula, W/o. late. Muralidhar, Occ: Employee, (ii) B. Bharadwaj, S/o Late Muralidhar, Occ: Doctor, (iii) B. Kuval Kashyap, S/o Late B. Muralidhar, Occ: Student all are R/o Flat No. 504, Shanthamma Apartment, H.No 2-2-18/C, D.D Colony, Bagh Amberpet, Hyderabad have filed the above Suit for DECLARATION & DIRECTION against the Defendants to Declare the Plaintiffs as the legal heirs of deceased B.Muralidhar and to Direct the Defendant No.1 herein to mutate the Suit Schedule Property bearing Plot No 198 adm 150 Sq.yds (including plinth area 2400 Sq.fts RCC in ground floor and 1200 Sq.fts in First Floor) in Sy.no 414, House No 11-1/98, in Sai Priya Colony, Situated at Dammaiguda, Nagaram Village, Keesara Mandal, Medchal Malkajgiri Dist ,Telangana, in the name of the Plaintiff no.1 and the matter is posted to **31-07-2024** for appearance of defendants. In case of objection with regard to the above suit the general public are hereby advised to come up with objections before the above mentioned Court on **31-07-2024 at 10-30 A.M.** failing which the matter will be heard Ex-parte.
**///BY ORDER OF THE COURT//**
**Ambadipudi Shankar, Advocate**
**2-2-7/1/1, #301, III Floor, Sri Rang Hemanth Golden Towers,D.D Colony, Shivam Road, Hyderabad -500013, 9849131651**

**PUBLIC NOTICE**
It is informed the General Public that I Sri Kattula Shekar, S/o Sri Kattula Mallesh aged about 40 years, Occupation Private Employee,R/o H.No.12-15-6/OUC1/A1, Back side Jamai Osmania, OU Campus, Secunderabad, Hyderabad 500007, Telangana State„ intending to Purchase all that the 2/3 Undivided share of House bearing NO. 2-10-141 ( PTIN No. 1020203576 ), admeasuring 157.5, Sq. yards or 131.67 Sq meters, having plinth area 400 Sft., RCC, Situated at Kummar Basti, Sri Rama Colony, Uppal Village, Under GHMC, Uppal Circle, Uppal Mandal, Medchal -Malkajgiri District. Telangana State. from my vendors Sri Kandi Kanti Badri Narayana Goud, S/o Late K Balaiah, he succeeded the property through Registered Release Deed Document No. 1186/2024 registered at SRO uppal. Therefore any person(s) having any claim in respect of the above referred property or Part thereof by sale, exchange, Mortgage, Charge, Gift, Maintenance, Inheritance, possession, lease, tenancy, sub tenancy, lien, license, hypothecation, transfer of the title or beneficial interest, under any trust right of prescription or pre - emptionor under any agreement, or other disposition or under any decree, order or awardor, otherwise claiming, howsoever, are hereby requested to make the same known in writing together with supporting to the under signed at there office at Namalagundu, Seethaphalmandi, Secunderabad. Within a period of 14 days ( both days inclusive ) of the publication thereof failing which the claim of such person (s) will deemed to have been waived or and abandoned,
**SCHEDULE OF PROPERTY**
all that the 2/3 Undivided share of House bearing NO. 2-10-141 ( PTIN No. 1020203576 ), admeasuring 157.5, Sq. yards, or 131.67 Sq meters, having plinth area 400 Sft., RCC, Situated at Kummar Basti, Sri Rama Colony, Uppal Village, Under GHMC, Uppal Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District. Telangana State. and bounded by: **North:** H.No. 2-10-142, **South:** H.No. 2-10-140, **East:** 20' Wide Road, **West:**10' Wide Lane,
Sd/- **Sri Kommu Naveen Kumar**
Advocate
Cell: 9908993709